## గిరిజనుల ఆరాధ్యుడు
# సంత్ సేవాలాల్


సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

ఎమ్మెల్యే బిఎల్ఆర్

2




www.aakshitha.com



People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

సోమవారం | 23 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 08


## వార్డుల్లో తిరగండి...
# సమస్యలు తీర్చండి

వారంలో ఐదు రోజులు రోజుకు రెండు గంటలు ప్రజల్లో ఉండాల్సిందే

ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే 'రోల్ మోడల్'గా తీర్చిదిద్దుతాం

కౌన్సిలర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దిశానిర్దేశం

మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అనిత బాధ్యతలు స్వీకరణ



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ఎన్నికల వరకే రాజకీయం గెలిచిన తర్వాత ఏ పార్టీ వారైనా ప్రజా ప్రభుత్వం తరపున పేదవాడికి సేవ చేయాల్సిందే. పదవి అనేది అధికారం కాదు, బాధ్యత అని గుర్తించాలని తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పెద్దతండాలోని మున్సిపల్ కార్యాలయంలో ఏదులాపురం నూతన మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత బాధ్యతల స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఫీల్డ్ లో ఉంటేనే వ్యవస్థ బాగుపడుతుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి నూతన ప్రజాప్రతినిధులకు తనదైన శైలిలో దిశానిర్దేశం చేశారు. ప్రజలు నమ్మి ఓటేశారని కేవలం కుర్చీలకే పరిమితం కాకుండా నిత్యం క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశించారు. ప్రతి కౌన్సిలర్ వారంలో ఐదు రోజులు ఉదయం పూట రెండు గంటలు తప్పనిసరిగా వార్డుల్లో పర్యటించాలి. ప్రతి పనికి నిధులు అవసరం లేదు మీరు బాధ్యతగా తిరిగితేనే అధికారులు, సిబ్బంది పనితీరు మెరుగుపడుతుంది అని ఆదేశాలు జారీ చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని తాగునీటి సమస్యలు మురికినీరు నిలవకుండా ..మిగతా 2లో

## పాదయాత్రతో
# సమస్యలకు చెక్

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



కాజిపేట్, అక్షిత ప్రతినిధి : ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించడమే లక్ష్యంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మన వాడకు మన నాయిని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఈ రెండు సంవత్సరాల్లో సాధించిన అభివృద్ధిని ప్రజలకు వివరించడంతో పాటు, రానున్న కాలంలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై కార్యాచరణ రూపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు. ఆదివారం కాజీపేట 47వ డివిజన్‌లో ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి ..మిగతా 2లో

# వీధుల్లో చెత్త వేయొద్దు

వాహనాల్లో వేస్తే పారిశుధ్యం మెరుగు

పారిశుద్ధ్యానికి శ్రీకారం చుట్టిన నూతన పాలకవర్గం

చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ బాబు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు ప్రారంభం

ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ సహకారంతో పట్టణంలో మౌలిక సదుపాయాలకు కృషి

మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు



కోదాడ, అక్షిత ప్రతినిధి : కోదాడ పట్టణాన్ని పారిశుద్ధ్యంతో పాటు అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుపుతామని కోదాడ నూతన మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట రత్నం బాబు అన్నారు. ఆదివారం పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులు ప్రారంభించి మాట్లాడారు. పట్టణంలో దోమల నివారణకు ట్రాక్టర్ ట్యాంకర్ ల ద్వారా నివారణ మందును పిచికారి చేయించారు. పట్టణ పారిశుధ్యానికి ..మిగతా 2లో

## పాదయాత్రతో సమస్యలకు చెక్



**మొదటి పేజీ తరువాయి...**

విస్తృత పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం, వెంటనే పరిష్కార దిశగా అడుగులు వేయడం మా బాధ్యత. రెండేళ్లలో చేసిన అభివృద్ధి పనులు ఒకవైపు ఉంటే, రానున్న రోజుల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగడం మరో వైపు. 26 డివిజన్‌లలో ఈ కార్యక్రమం నిర్వహించి ప్రతి ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం అని పేర్కొన్నారు. పర్యటనలో తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యపై పత్రాలు స్వీకరించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## వార్డుల్లో తిరగండి... సమస్యలు తీర్చండి



**మొదటి పేజీ తరువాయి...**

చూడటం నాలాల కబ్జాలను అడ్డుకోవడంపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 15 రోజుల్లో మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని అప్పటికి ప్రతి వార్డు సమస్యపై కౌన్సిలర్లకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎండి నిరంజన్ ను పరమర్శించిన మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి మండలం, వెన్నచర్ల గ్రామము ఎండీ నిరంజన్ కు కిడ్నీ సమస్య తో బాధపడుతూ ఉంటూ ఉన్న విషయం తెలిపిన వెంబడే మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రవేట్ ఆసుపత్రిలో చేర్పించి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు. డాక్టర్లు కూడ స్పందించి ఎండీ నిరంజన్ కి డయాలసిస్ చికిత్స చేసినారు. ఈ విషయం తెలిసిన వెంబడే మహబూబ్ నగర్ ఆసుపత్రికి వెళ్లి కుటుంబసభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని అలాగే వారి ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కోరినారు.

# గిరిజనుల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్



### సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** ఈ నెల 23న సోమవారం మిర్యాలగూడ నియోజకవర్గం స్థాయి శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఘనంగా జరగనున్న బంజారా సోదర సోదరీమణులు ఉద్యోగ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సేవలాల్ జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. గిరిజన బంజారాలు అత్యంత వైభవంగా జరుపుకునే సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. జయంతి రోజున మిర్యాలగూడ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం నుండి సంత్ సేవాలాల్ భవనం ఎన్ఎస్పి క్యాంప్ వరకు గిరిజన సంప్రదాయ వేషధారణ డప్పు వాయిద్యాలతో ఆటపాటల ద్వారా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మహాభోగ్ బండారో కార్యక్రమం నిర్వహిస్తున్నమని చెప్పారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే సంత సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు అధికారులు అనధికారులు, విద్యావంతులు మహిళలు కుల సంఘాలు విద్యార్థి సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందించడం, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కొర్రనాగునాయక్, రవితేజ నాయక్, సర్పంచులు సిద్దు నాయక్, శ్రీహరి, మండల విద్యాధికారి ధర్మానాయక్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ నాయక్, కృష్ణకాంత్ నాయక్, కృష్ణానాయక్, మురళినాయక్ పాల్గొన్నారు.

# పరీక్షల భయాన్ని తొలగించే శిక్షణ



**మందమర్రి రూరల్, అక్షిత న్యూస్:** మందమర్రి పట్టణంలోని లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి శిక్షణ సమన్వయకర్త, ప్రేరణ ప్రసంగకర్త తాడూరి శ్రీనివాస్ ఆచార్య విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 23న నిర్వహించబడే ఈ కార్యక్రమంలో పరీక్షల భయాన్ని ఎలా తొలగించుకోవాలి. జూన్ నుండి మార్చి వరకు చదివిన,విన్న అంశాలను పరీక్షల్లో సమర్థంగా ఎలా వ్రాయాలి, సమయపాలన, లక్ష్య సాధన వంటి అనేక ముఖ్యమైన అంశాలపై మూడు గంటల పాటు సమగ్ర శిక్షణ అందించబడుతుంది. ఇందులో భాగంగా భారత మాజీ రాష్ట్రపతి ఏ. పి. జె. అబ్దుల్ కాలం ఆలోచనా విధానాన్ని ఉదాహరణగా తీసుకుని, సాధారణ వ్యక్తి మహానుభావుడిగా ఎలా ఎదగగలడో వివరించడంతో పాటు సంపూర్ణ వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించనున్నారు.

అనుభవజ్ఞులైన లీడ్ ఇండియా ఫౌండేషన్‌లోని ఉన్నత వ్యక్తిత్వ వికాస శిక్షకుల ద్వారా ఈ శిక్షణ ఇవ్వబడుతుందని, విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా ఇది ఎంతో ఉపయోగకరమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సర్ తస్నీమ్ తెలిపారు.

## వీధుల్లో చెత్త వేయొద్దు

**మొదటి పేజీ తరువాయి...**

ప్రధాన ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో పట్టణంలో పారిశుద్ధ్యం తో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. పట్టణ ప్రధాన సమస్యలు డ్రైనేజీలు సిసి రోడ్లు విద్యుత్తు మంచినీరు దోమల ,కుక్కల , బెడద నివారణకు చర్యలు ప్రారంభిస్తున్నట్లు



తెలిపారు. పట్టణ ప్రజలు పారిశుధ్యంకి సహకరించాలన్నారు. ఇండ్లలో చెత్తాచెదారం వీధుల్లో వేయకుండా తమ మున్సిపల్ వాహనాలకు అందించాలన్నారు. ఎక్కడైనా సిబ్బంది గైర్హాజరైతే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. రానున్న వేసవిలో నీటిని ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు ప్రగతి పద్మ నాగేశ్వరరావు కొల్లా కోటిరెడ్డి ఎస్కే షఫీ తోట జ్యోతి శ్రీనివాస్ పాశం శ్రీనివాస్ కర్రీ సుబ్బారావు తూణం కృష మోదం గురువమ్మ సైదుబాబు గంధం పాండు చైతన్య నాయక్ నెమ్మాది దేవమని కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు కాజా నాగయ్య మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# యూనియన్ల ప్రతిపాదనల మేరకే అక్రిడిటేషన్ కమిటీలు



**ఖమ్మం, అక్షిత బ్యూరో :** యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు ఏర్పాటు చేస్తామని, వెబ్ సైట్ సమస్యలు పరిష్కరిస్తామని టీయూడబ్ల్యూజె(ఐజెయు) ప్రధాన కార్యదర్శి

రామ్ నారాయణకు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హామీ ఇచ్చారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరిన టియుడబ్ల్యూజే ఐజేయు బృందం మంత్రిని ఆదివారం నాడు ఖమ్మంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో రామనారాయణ  నేతృత్వంలో కలిసి వినతిపత్రం అందజేశారు.

కేబుల్ చానల్స్, చిన్న పత్రికలకు కూడా అక్రిడేషన్లు ఇవ్వాలని  ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.రామ్ నారాయణ ఈ సందర్భంగా మంత్రికి అన్ని విభాగాల జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. రాష్ట్రంలో 44709 మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇస్తామని చెప్పారని, తమరు ఇచ్చిన జీవో ప్రకారం చూస్తే 50% కార్డులు కూడా రావనే గందరగోళం జర్నలిస్టుల్లో నెలకొందని పేర్కొన్నారు. ఫ్రీలాన్సర్, వెటరన్ జర్నలిస్టులకు పెట్టిన నిబంధనలు ఇబ్బందిగా ఉన్నాయని, వెబ్ సైట్ ఓపెన్ చేస్తే అందులో అడిగే ప్రశ్నలు కార్డులు ఇచ్చేలా లేవని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నట్లు మంత్రి దృష్టికి తెచ్చారు. వెబ్సైట్ ఫార్మేట్ సులభతరంగా లేదని ప్రస్తావించారు. జిల్లా అక్రిడేషన్ కమిటీలలో గత సాంప్రదాయం ప్రకారం రిజిస్టర్డ్ యూనియన్ నుంచి లెటర్ పంపితే కమిషనర్ కార్యాలయం ఆమోదించి వారిని కమిటీలో సభ్యులుగా తీసుకున్నారని, ప్రస్తుతం దానిని పక్కన పెట్టి కలెక్టర్లకు అధికారం కల్పించడాన్ని తప్పు పట్టారు. ఇది అత్యంత విచారకరమన్నారు. పాత పద్ధతినే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత జీవో ప్రకారం కలెక్టర్ అందరిని నామినేట్ చేస్తారనే ఉందని , ఇది సాధ్యం కాదని, కలెక్టర్కు కొత్త చిక్కులు తెచ్చి పెడుతుందని పేర్కొన్నారు. మా విన్నపాన్ని పరిశీలించి గతంలో అక్రిడేషన్ కమిటీలు ఏ విధంగా ఏర్పాటు చేశారో అదే సాంప్రదాయాన్ని కొనసాగించాలని రామ్ నారాయణ మంత్రిని కోరారు. జీవో ప్రకారం పెద్ద పత్రికలు, శాటిలైట్ చానల్స్,  డెస్క్ జర్నలిస్టుల కార్డులు తగ్గించడం జరిగిందని, దీంతో ఇబ్బందులు తప్పవనే ఆందోళనతో జర్నలిస్టులు ఉన్నారని పేర్కొన్నారు. చిన్న పత్రికల వారు కూడా తమకు గతంలో మాదిరిగా కార్డులు రావని ఆందోళనలో ఉన్నారని, కేబుల్ చానల్స్ జర్నలిస్టులకు అన్యాయమే జరుగుతుందని వివరించారు. గతంలో వారు కార్డులు పొందినప్పటికీ , ఈసారి కార్డులు రావని ఆందోళన చెందుతున్నారని 20 నిమిషాల పాటు అన్ని అంశాలపై మంత్రికి వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. అక్రిడేషన్ వెబ్ సైట్ ను సరళీకరణ చేస్తామన్నారు. అక్రిడేషన్ల గడువు మరో నెల పొడిగింపు జరుగుతుందని, జర్నలిస్టులు, సంఘాల నాయకులు ఆందోళన చెందరాదన్నారు. అర్హులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. మంత్రిని కలిసిన వారిలో టీయూడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, మాజీ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, యూనియన్ జిల్లా కార్యదర్శి మైస పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మామిడాల భూపాల్, జర్నలిస్టుల జిల్లా హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మోయినుద్దీన్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వేగినాటి మాధవరావు, జిల్లా నాయకులు ఏలూరు వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



## భైంసాలో ఈద్-ఉల్-ఫిత్ర్‌కు ప్రత్యేక ఏర్పాట్ల పరిశీలన

### నమాజుదారులకు శుభ్రత, తాగునీరు సహా అన్ని మౌలిక వసతులు కల్పించాలని ఆదేశాలు

### అఫ్జల్ షా బయాబాని దర్గాలో కొత్త వాటర్ పంప్ ఏర్పాటు



**నిర్మల్ భైంసా/ అక్షిత బ్యూరో, ఫిబ్రవరి 22:** భైంసా పురపాలక సంఘం నూతన చైర్మన్ తుమోల్ల దత్తాత్రి, వైస్ చైర్మన్ మిర్జా ఇద్రీస్ బేగ్ మున్సిపల్ అధికారులతో కలిసి భైంసా పట్టణంలోని ప్రాచీన ఈద్గాను సందర్శించి ఈద్–ఉల్–ఫిత్ర్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని చేపట్టిన ప్రత్యేక ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఈద్–ఉల్–ఫిత్ర్ నమాజ్‌కు హాజరయ్యే ప్రార్థకులకు శుభ్రత, తాగునీరు మరియు ఇతర మౌలిక సదుపాయాలు సమకూర్చాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఈద్గా సమీపంలోని హజ్రత్ అఫ్జల్ షా బియ్యబాని దర్గా పరిసర ప్రాంతంలో భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు కొత్త వాటర్ పంప్‌ను ఏర్పాటు చేశారు. నీటి సరఫరా నిరంతరంగా కొనసాగడంతో పాటు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను కచ్చితంగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా షేక్ నోమాన్ మహ్మద్ అస్లాం, షేక్ జాకిర్ తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చింతల జన్మదిన వేడుకలు..





**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్:** బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు  చింతల వెంకటేశ్వర్ రెడ్డి  పుట్టినరోజు సందర్భంగా ఈరోజు చింతల యువసేన మరియు వారి అభిమానుల ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది అంతరం రాయగిరిలోని సహృదయ అనాధ వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు మధ్యాహ్న భోజన అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ వెంకటేశ్వర రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ శ్రీ యాదాద్రి లక్ష్మీనృసింహ స్వామి వారి ఆశీస్సులతో భవిష్యత్తులో వారు ఎన్నో అత్యున్నత పదవులు అధిరోహించాలని తెలపడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంలో వలపు విజయ్, దండబోయిన బలరాజ్ యాదవ్, గాజుల నవీన్, పల్లెపాటి రవికుమార్, ఎలిమినేటి మహేంద్ర రెడ్డి, దోషపాటి హరీష్, కూదే శ్రీశైలం, మోతే మనోహర్, నాగారం నరేష్ మరియు చింతల యువసేన నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నందుపల్లి గ్రామంలో హై మాక్స్ లైటింగ్ ఏర్పాటు సర్పంచ్ దేశపాగ నరసింహ

**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందుపల్లి గ్రామంలో.. సర్పంచి దేశపాగ నర్సింహ మాట్లాడుతూ.. గ్రామంలో హై మాక్స్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం నియోజకవర్గం



ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి చొరవతో.. రెండు లైటింగ్ లో ఏర్పాటు చేయడం జరిగిందని  సర్పంచ్ అన్నారు ఇంద్రమ్మ కమిటీ సభ్యులు షేక్ షరీఫ్, కాశ గౌని జగదీష్, హబీబ్, వీరందరూ ప్రత్యేక చొరవ చూయించి గ్రామానికి లైటింగ్ వచ్చే విధంగా సహకరించినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు గ్రామ సర్పంచ్ తెలియజేశారు కార్యక్రమంలో రంగుల రవి హాజీరై తదితరులు  పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



## నిరుపేద ఆడ బిడ్డ వివాహానికి జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు 21000/-పట్టుచీర సహాయం అందజేత

**లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్**



**కల్వకుర్తి అక్షిత న్యూస్:** కడ్తాల్ మండలం గనుగుమర్ల తండ గ్రామపంచాయతీ కి చెందిన మూణావత్ శారద కిషన్ దంపతుల కూతురు మంజుల వివాహానికి 21000 వేల రూపాయలు పట్టుచీర ను రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ మూడవత్ శారద కిషన్ దంపతుల కూతురు మంజుల వివాహానికి హాజరై ఇట్టి సహాయాన్ని అందించడం జరిగింది. అలాగే గానుగుమల్ల తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ సేవ్య నాయక్ 20000 వేల రూపాయలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా శారద కిషన్ దంపతులు మాట్లాడుతూ తమ ఆడబిడ్డ మంజుల పెండ్లికి పెద్దన్నల పెద్ద మనసుతో సహాయం చేసిన కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ అలాగే స్థానిక సర్పంచ్ సేవ్య నాయక్ లకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ కడ్తాల్ మండలం లో ఏ నిరుపేద ఆడబిడ్డకు పెళ్లి చేయాలన్న అట్టి కుటుంబ సభ్యులకు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉండి ఆర్థిక సహాయం చేస్తుందని గనుగు మల్ల తండా గ్రామ పంచాయతీకి చెందిన మునావత్ శారద కిషన్ దంపతుల కూతురు మంజుల పెళ్ళికి తమ చారిటబుల్ ట్రస్ట్ తరఫున 21 వేల రూపాయలను అలాగే పట్టుచీరను ఇవ్వడం జరిగిందని స్థానిక సర్పంచ్ సేవ్య నాయక్ 20వేల రూపాయలను ఇవ్వడం జరిగిందని మొత్తం 41 వేల రూపాయలను ఒక పట్టు చీరను ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శీను నాయక్ చాంది లక్ష్మణ్ నాయక్ మాజీ ఉప సర్పంచ్ శారదా పాండు నాయకులు సక్రు మునేష్ హరి రాకేష్ మహేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ మేయర్





**కరీంనగర్, అక్షిత బ్యూరో :** కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆదివారం రోజు మేయర్ గా నూతనంగా భాధ్యతలు స్వీకరించిన మేయర్ కొలగాని శ్రీనివాస్ ను కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు లు కలిసి పూల మొక్కను అందించి శు భాకాంక్షలు తెలిపారు.

# హమాలీల హక్కుల సాధనకై ఐక్య పోరు

**రక్షణ లేని హమాలి జీవితాలు**

**సమగ్ర చట్టం సాధనకు ఉద్యమిద్దాం**

**ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలి**

**హమాలి సంఘం సిఐటియు జిల్లా అధ్యక్షులు గోమాస ప్రకాష్**



**మందమర్రి రూరల్, అక్షిత న్యూస్:** మందమర్రి మండలం సారంగపెల్లి గ్రామంలో హమాలీల జనరల్ బాడీ సమావేశం శెట్టి శంకరయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు అనుబంధ హమాలి సంఘం జిల్లా అధ్యక్షులు గోమాస ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గోమాస ప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని రకాల హమాలీల జీవితం రక్షణలేని పరిస్థితుల్లో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీల హక్కుల సాధనకై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. హమాలీల రక్షణ కోసం సమగ్ర చట్టం చేయాలని, ప్రమాద బీమా (ఇన్సూరెన్స్), పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, వృద్ధాప్య పెన్షన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా గోమాస ప్రకాష్, అధ్యక్షులుగా శెట్టి శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా గోలెం మల్లేష్, కోశాధికారిగా పెద్దపెల్లి వెంకటేశం, ఉపాధ్యక్షులుగా వై. రవీందర్, సహాయ కార్యదర్శిగా పెంట రమేష్, కమిటీ సభ్యులుగా పెద్దపల్లి ఓదెలు, మామిడాల వెంకటేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన హమాలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కనకబండి సీతమ్మ మరణం సిపిఐకి పార్టీకి తీరని లోటు

**నివాళులర్పించిన బాగం, దండి, మౌలానా, కర్నాటి**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు సతీమణి కనకబండి సీతమ్మ (80) శనివారం అనారోగ్యంతో హైదరాబాద్ లోని ప్రవేట్ ఆసుపత్రిలో మృతి చెందారు. ఆదివారం తమ స్వగ్రామం భైరవునిపల్లి లో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు జిల్లా కార్యదర్శి దండి సురేష్ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ పార్థివదేహాన్ని కి ఎర్రజెండా కప్పి పూల మాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

అనంతరం వారు మాట్లాడారు. సీతమ్మ లేని లోటు సిపిఐ కి తీరని లోటని అన్నారు. ఆమె అందరి తో కలివిడిగా ఆప్యాయంగా ఉండేది అని కొనియాడారు. పార్టీ కార్యక్రమాల్లో పలు పంచాయతీ విషయాలలో పను సూచనలు చేసేదని తెలిపారు. ఆమె మరణం బాధాకరమని అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు సిపిఐ జిల్లా నాయకులు గుండపనేని హరినాథ్ గుండపనేని చలపతిరావు సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కర్నాటి నళిని రాణి బాగం నరసింహారావు పాల్తియ శ్రీనివాసరావు పాలపాటి అశోక్ సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు ఆలేటి ఉమామహేష్ సహాయ కార్యదర్శులు పార్టీ శ్రేణులు ఉన్నారు. అదే విధంగా సీతమ్మ కు వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపుసల సీతారాములు గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల మాల్లిబాబు కూరాకుల నాగభూషణం శాఖమూరి రమేష్ కొడాలి గోవిందరావు నల్లని మల్లికార్జునరావు వల్లాల రాధాకృష్ణ

కెవి రెడ్డి గుడవర్తి నాగేశ్వరరావు యడ్ల తిరుపతిరావు పాగర్తి సుధాకర్ మల్లెబోయిన గోవిందరావు పగిడికత్తుల రామదాసు సివై పుల్లయ్య ఉన్నారు.

## 26 నుంచి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ డ్రైవ్ ప్రారంభం

**మిర్యాలగూడ నియోజకవర్గం జనసేన నాయకులు కోట్రా గోవర్ధన్**




**అడవిదేవులపల్లి, అక్షిత ప్రతినిధి:** ఈనెల 26వ తేదీ నుంచి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా ప్రారంభం కానున్నట్లు మిర్యాలగూడ నియోజకవర్గ జనసేన నాయకులు కోట్రా గోవర్ధన్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ మరియు ఎన్నికల కో-ఆర్డినేటర్ మేకల సతీష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సరికొప్పుల నాగేశ్వరరావు మార్గదర్శకత్వంలో సభ్యత్వ నమోదు ప్రక్రియను గ్రామ, మండల, పట్టణ స్థాయిల్లో దూకుడుగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా ప్రతి కార్యకర్త, వీరమహిళ, మెగా అభిమాని తప్పనిసరిగా క్రియాశీలక సభ్యత్వం పొందాలని పిలుపునిచ్చారు.

సభ్యత్వానికి అవసరమైన వివరాలు, అభ్యర్థి ఫోటో మొబైల్ నెంబర్, ఆధార్ నెంబర్, నామినీ ఆధార్ నెంబర్ (తల్లి / తండ్రి / భార్య) ఆధార్ కార్డ్ ఫోటో నమోదు రుసుము: ₹400/- ఈ సభ్యత్వం కేవలం పార్టీ గుర్తింపుకే కాకుండా సంక్షేమ భరోసాను కూడా అందిస్తుందని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణం సంభవించిన పక్షంలో సభ్యుని కుటుంబానికి ₹5 లక్షల వరకు ఆర్థిక సాయం, ప్రమాదాల కారణంగా ఆసుపత్రి చికిత్స అవసరమైన సందర్భాల్లో ₹10,000 నుంచి ₹50,000 వరకు వైద్య సహాయం అందించబడుతుందని వెల్లడించారు. పార్టీ కోసం శ్రమిస్తున్న ప్రతి జనసైనికుడికి భద్రతా కవచం కల్పించడమే మా లక్ష్యం అని గోవర్ధన్ స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పార్టీ ముందుకు సాగుతోందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సంప్రదించాల్సిన నెంబర్ 9676071102.

# ఉద్యమకారుల ఆత్మగౌరవ పోరాటానికి దక్కిన విజయం కవితక్క

# గర్జనతో దిగివచ్చిన సర్కార్

**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో పాండురంగారెడ్డి మాట్లాడుతూ.ఎతెలంగాణ జాగృతి పోరాట పటిమకు నిదర్శనం. ఉద్యమకారుల పక్షాన కవితక్క ఉంటే. కేటీఆర్ ఎందుకు మౌనంగా ఉన్నారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి సూటి ప్రశ్న. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం సాగుతున్న పోరాటం సత్ఫలితాలను ఇచ్చిందని, ఇది తెలంగాణ జాగృతి పోరాట పటిమకు దక్కిన విజయమని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేఖరులకు అందజేసిన ఒక ప్రకటనలో ఆయన ప్రస్తుత రాజకీయ పరిణామాలు ఉద్యమకారుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించిన తీరును వివరించారు. జై తెలంగాణ. అని గర్జించిన ఆ ఉద్యమ గొంతుకలు పునరాలోచనలో పడ్డాయి. స్వరాష్ట్ర సాధనతో సంబురపడ్డ ఆ గుండెలకు పుష్కర కాలమైనా ఆశించిన ఆత్మగౌరవం దక్కక అల్లాడుతున్న ప్రస్తుత పరిస్థితులలో రాష్ట్ర  కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమకారుల హక్కుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని పాండురంగారెడ్డి స్పష్టం చేశారు. ఉద్యమకారుల సమస్యలను గాలికొదిలేస్తే బంగ్లా బయటకు గుంజుతారు అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత  చేసిన శక్తివంతమైన హెచ్చరికతోనే రాష్ట్ర ప్రభుత్వంలో చలనం వచ్చిందని ఆయన అన్నారు. ఈ ఒత్తిడి ఫలితంగానే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా వచ్చి ఉద్యమకారుల సమస్యలను



వినడం, వారికి తక్షణమే న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.

ఇదే సందర్భంలో బిఆర్ఎస్ పార్టీ వైఖరిని పాండురంగారెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. ఒకవైపు కవితక్క ఉద్యమకారుల కోసం అలుపెరగని పోరాటం చేస్తుంటే, మరోవైపు కేటీఆర్ ఉద్యమకారుల విషయంలో కనీసం నోరు మెదపకపోవడం విస్మయం కలిగిస్తోందని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఉద్యమ ద్రోహులకు పెద్దపీట వేసి, అసలైన ఉద్యమకారుల ఉనికి లేకుండా చేశామన్న అపరాధ భావనతోనే కేటీఆర్ ముఖం చాటేస్తున్నారా లేక తన తప్పును ఇంకా తెలుసుకోలేదా అని తెలంగాణ సమాజం తరపున ఆయన సూటిగా ప్రశ్నించారు.

తెలంగాణ ఉద్యమకారులకు ఏ కష్టం వచ్చినా, ఆత్మగౌరవానికి భంగం వాటిల్లినా కవితక్క ఎల్లప్పుడూ ముందు వరుసలో నిలబడి పోరాడుతారని ఈ పరిణామం మరోసారి రుజువు చేసిందని పాండురంగారెడ్డి అన్నారు. ఉద్యమకారుల సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు తెలంగాణ జాగృతి విశ్రమించదని ఆయన స్పష్టం చేశారు.

### మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## ఏదులాపురం నూతన ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లకు సన్మానం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఏదులాపురం మున్సిపల్ ఛైర్మన్ క్యాంప్ ఆఫీస్ లో నూతనంగా ఎన్నికైన ఏదులాపురం మున్సిపల్ ఛైర్మన్ పోకబత్తిని అనిత వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ మూడో వార్డు కౌన్సిలర్ కొమరగిరి సత్యావతి సుమన్ లను ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువా లు కప్పి బొకేలు అందచేసి సన్మానించారు.ఈసందర్భంగా ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోదాటి గిరి మాట్లాడుతూ తాము ప్రతి రోజు స్విమ్మింగ్ చేసే గురుదక్షిణ ఫౌండేషన్ మున్నేరు ప్రాంతం ఏదులాపురం మున్సిపల్ పరిధిలో ఉన్నందువల్ల గౌరవ సూచకంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ లను కలిసి సన్మానించామని అదేవిధంగా మూడో వార్డు నుండి మా అసోసియేషన్ ఎక్జిక్యూటివ్ మెంబర్ కొమరగిరి సుమన్ భార్య సత్యావతి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన సందర్భంగా వారిని కూడా సన్మానించామని పేర్కొన్నారు.ప్రతి రోజు దాదాపు రెండు వందల మంది స్విమ్మర్లు గురుదక్షిణ ఫౌండేషన్ దగ్గర మున్నేరు లో ఈత కొడుతుంటామని వేసవి సెలవుల్లో పిల్లలు ఎక్కువ సంఖ్యలో వస్తారని దాదాపు నాలుగు వందల మంది పైగా ఉంటారని మున్నేరు కు నిర్మిస్తున్న కరకట్ట కు రెండు వైపులా మెట్లు నిర్మించాలని ఏదులాపురం



మున్సిపల్ ఛైర్మన్ ను కోరినట్లు తెలిపారు.ఈత నేర్చుకోవడానికి బాలికలు మహిళలు కూడా వేసవిలో వస్తారని వారి సౌకర్యార్థం రెండు స్నానపు గదులు బట్టలు మార్చుకోవడానికి ప్రభుత్వం నుండి ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సిరిపురపు బుజ్జి అధ్యక్షుడు కోదాటి గిరి ప్రధాన కార్యదర్శి మందపల్లి లక్ష్మణ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొనకంచి వీరభద్రం గౌరవ సలహాదారులు కనకం జనార్ధన్ రావు జాయింట్ సెక్రటరీ లు షేక్ జానీమియా బోయిన విశ్వనాథం ఎక్జిక్యూటివ్ మెంబర్ లు కొమరగిరి సుమన్ ఏయన్ఆర్ దోనే నాగేందర్ రెడ్డి పద్మనాభ రెడ్డి నల్లు వెంకట్ రెడ్డి కొలికపాక నాగేశ్వరరావు మద్ది నాగేశ్వరరావు పరమేష్ మోరం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## భవాని మాత విగ్రహ ప్రతిష్టాపన 25వ వార్షికోత్సవ వేడుకలు

### అన్నదాన కార్యక్రమం నిర్వహణ



**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** దామరగిద్ద మండలంలోని ఎస్ ఎస్ కే సమాజ్ ఆధ్వర్యంలో భవాని మాత విగ్రహ ప్రతిష్టాపన 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం  ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా దామరగిద్దలోని భవాని మాత మందిరంలో ఉదయం 11 గంటలకు హారతి,ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.అనంతరం ప్రభురాజ్ రఘునాథరావు ఠక్ (రిటైర్డ్ టీచర్) సహకారంతో అన్న, ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ పవిత్ర కార్యక్రమానికి ఎస్ ఎస్ కే సమాజ్‌కు చెందిన బంధుమిత్రులు,మహిళా సోదరీమణులు,యువకులు కుటుంబ సమేతంగా హాజరై వేడుకలను విజయవంతం చేశారు.భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని భవాని మాత ఆశీస్సులు తీసుకున్నారు. చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు,కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నొసలై గ్రామంలో 8వ వార్డ్ మహిళ అధ్యక్షురాలు మనవరాలు డోలాహారం నామకరణంకార్యక్రమం



**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** నొసలై గ్రామంలోని 8వ వార్డు మహిళా అధ్యక్షురాలు కుంటిమారి సుజాత  మనవరాలి డోలాహారం నామకరణ కార్యక్రమం సోమవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ కందేన్ పల్లి సత్యమ్మ,మనోజ్‌తో కలిసి పాల్గొన్నారు.శిశువుకు ఆస్వాదించి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే సిద్దన్ లక్ష్మణ్,గొల్ల లక్ష్మణ్,బోయ వెంకటయ్య,నందు మహేందర్, కుంటిమారి అశోక్ తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం నుంచి ప్రజావాణి పునఃప్రారంభం:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రకటన



**నిర్మల్, అక్షిత బ్యూరో,ఫిబ్రవరి 22:** జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 23వ తేదీ నుండి యథావిధిగా తిరిగి ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని మళ్లీ ప్రారంభిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. జిల్లాలోని ప్రజలు తమ సమస్యలు, వినతులు, ఫిర్యాదులు తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులను ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో నేరుగా అధికారులకు సమర్పించవచ్చని సూచించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రజావాణి వేదికగా ఉపయోగపడుతుందని పేర్కొంటూ, జిల్లావాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అధికారులు సంబంధిత శాఖల సమన్వయంతో అందిన వినతులపై తక్షణ చర్యలు తీసుకుంటారని తెలిపారు.

## కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్, అక్షిత బ్యూరో :** కరీంనగర్ నగర పాలక సంస్థ మేయర్ గా కొలగాని శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆయన చాంబర్ లో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు చేపట్టారు. ప్రజల త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు తొలగించడం, సమ్మర్ ఆక్షన్ ప్లాన్ లో భాగంగా విలీన గ్రామాల డివిజన్ల 49 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు పరిపాలనాపరమైన మంజూరు కు ఫైల్ పై మొదటి సంతకం చేశారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ నగర ప్రజలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. పదవికి సహాకరించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుకి, జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థ లో మొట్ట మొదటి సారిగా భారతీయ జనతా పార్టీ నుండి మేయర్ పీఠం దక్కించుకోవడం శుభ సూచకమన్నారు. ప్రజల సహాకారంతోనే ఈ అవకాశం వచ్చిందని, బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, పాలకవర్గ సభ్యుల సహాకారంతో రాబోవు 5 సంవత్సరా పాలకవర్గం లో 66 డివిజన్ల అభివృద్దే ద్యేయంగా పని చేస్తామని వెల్లడించారు.నగరాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసే దిశగా తమ పాలకవర్గం పటిష్టమైన ప్రణాళికతో కృషి చేస్తామని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాకారం, పాలకవర్గ సభ్యుల సహకారం తో నగరాన్ని మరింత సుంధరంగా తీర్చి దిద్దుతామన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు, నగరపాలక సంస్థ లో పౌర సేవలు వేగవంతంగా అందేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రాబోయే వేసవి కాలం దృష్ట్యా ప్రజల త్రాగు నీటి ఇబ్బందులు తొలగించేందుకు 49 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు పరిపాలనాపరమైన మంజూరు ఇవ్వడం జరిగిందిని, పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజల నీటి కష్టాలను తొలగిస్తామని తెలిపారు. నూతనంగా విలీనం చెందిన గ్రామాల డివిజన్లను సమాంతరంగా అభివృద్ధి చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పించి ఇబ్బందులు తొలగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, బీజేపి పార్టీ జిల్లా అధ్యక్షులు కృష్ణా రెడ్డి, పాలకవర్గ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## యథావిధిగా ప్రజావాణి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, అక్షిత బ్యూరో:** ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా సోమవారం నుంచి కొనసాగించ నున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## తాడూర్ కేజీబీవీ ఏఎన్ఎం షాహిన్ సుల్తానాకు ఉత్తమ ఉద్యోగ పురస్కారం

### జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అమరేందర్




**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని తాడూర్ మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఏఎన్ఎమ్‌గా విధులు నిర్వహిస్తున్న షాహిన్ సుల్తానా ను నాగర్ కర్నూల్ డివిజన్ ఉత్తమ ఏఎన్ఎమ్‌గా ఎంపికై ప్రశంసలు అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల ఆరోగ్య సంరక్షణలో విశేష సేవలు అందిస్తున్నందుకు ఆమెకు ఈ గౌరవం లభించింది.

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి కేజీబీవీ బాలికల "ల్యూమినస్ లీగ్ కేజీబీవీలు" ప్రేరణ కార్యక్రమంలో ఆమెను ఘనంగా సన్మానించారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అమరేందర్, డిఇఓ రమేష్ కుమార్, కార్యాలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్, జీసీడీవో శోభారాణి, ఫైనాన్స్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి, మండల విద్యాధికారి త్యాగరాజు తదితరులు ఆమెకు ప్రశంసా పత్రం అందజేసి అభినందనలు తెలిపారు.

కేజీబీవీలో చదువుతున్న బాలికల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, యుక్తవయస్సు బాలికల వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, ఆరోగ్య సమస్యలను నిరంతరం పర్యవేక్షించడం, అవసరమైన సమయంలో తక్షణ వైద్య సహాయం అందించడం వంటి అంశాల్లో షాహిన్ సుల్తానా విశేష కృషి చేస్తున్నారని అధికారులు తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువులో చురుకుదనం పెరుగుతుంది అనే నమ్మకంతో ఆమె ఎల్లప్పుడూ పాఠశాలలో అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారని పేర్కొన్నారు.

షాహిన్ సుల్తానా ఉత్తమ ఏఎన్ఎమ్‌గా ఎంపిక కావడం పట్ల కేజీబీవీ విద్యార్థినులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ గుర్తింపు తనకు మరింత బాధ్యతను కలిగించిందని, భవిష్యత్తులో కూడా విద్యార్థినులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉంటానని సన్మానితురాలు షాహిన్ సుల్తానా తెలిపారు.

ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రత్యేక అధికారి విజయతో పాటు సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన

## కుల అహంకార చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం..

### నిందితులకు కఠిన శిక్షలు విధించాలి

### పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రతాప్ సిద్దు




**నారాయణపేట ,అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన కుల అహంకార చర్యలకు పాల్పడిన నిందితులను వెంటనే శిక్షించాలని నారాయణపేట జిల్లా జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జరిగింది. ఈ సందర్భంగా పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు, ప్రతాప్ సిద్దు జిల్లా కార్యాలయంలో,మాట్లాడుతూ టికెట్ లేకుండా గుడిలోకి ప్రవేశించిన కారణం గా చాకలి కులస్తులు ఐన గణేష్, చంద్రకళ, మౌనిక ల పై అదే గ్రామ సర్పంచ్ తుకారాం రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి,మధు రెడ్డి ఈ రెడ్డి వర్గం అంతా...రాయలేని భాష తో బూతులు తిడుతూ.. దురహంకారంతో అతి కిరాతకంగా భయంకరంగా వారిపై దాడి చేశారు, మరియు రెండు నెలల పసిబిడ్డని కాలు తో తన్ని చంపారు. ఈ రెడ్డిల దురహంకార సంఘటన ను ప్రగతిశీల యువజన సంఘం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. అంతే కాకుండా నిందితులను వెంటనే అరెస్టు చేసి వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. అట్లాగే నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ, కలెక్టర్ వెంటనే బాధితులకు భద్రత కల్పించి వారికి తగు నష్టపరిహారం చెల్లించడమే కాకుండా వారికి వైద్య చికిత్సలు అందేలాగా చేయాలని అన్నారు. ఈసంఘటన ముఖ్యమంత్రి జిల్లాలో జరిగి నాలుగు రోజులైనా నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా, తిరిగి బాధిత కుటుంబం పై కేసులు పెట్టి, అగ్రవర్ణాలకు కొమ్ముకాస్తున్న పోలీసు వ్యవస్థ చర్యలు దుర్మార్గమైనవి. బాధ్యత రహితంగా వ్యవహరించిన స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు నిర్వహిస్తున్న సంబంధిత పోలీసు అధికారిని కూడా తక్షణమే విధుల నుంచి తొలగించాలని అంతే కాకుండా వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి అయినా రేవంత్ రెడ్డి దీనిలో జోక్యం చేసుకొని నిందితులను వెంటనే శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

# బొగ్గుల శ్రీనివాస్ హత్య కేసును ఛేదించిన కూసుమంచి పోలీసులు




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** పవన్ కళ్యాణ్ హటావో పాలిటిక్స్ బచావో పుస్తక రచయిత గా ఫేమస్ అయినా ప్రముఖ రచయిత యూట్యూబర్ బొగ్గుల శ్రీనివాస్ హత్య కేసును ఖమ్మం జిల్లా కూసుమంచి పోలీసులు ఛేదించారు. శ్రీనివాస్ హత్యకు దారి తీసిన పరిస్థితులను పరిణామాలను ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి ఆదివారం మీడియాకు వెల్లడించారు. ఆర్థిక లావాదేవీల వివాదమే శ్రీనివాస్ దారుణ హత్యకు దారి తీసినట్లు చెప్పారు. అశ్వరావుపేటకు చెందిన సుపారీ ముఠా శ్రీనివాస్ ను కత్తులతో పొడిచి ఇనుపరాడ్లతో కొట్టి చంపినట్లు ఏసీపీ తెలిపారు. ఈ హత్యోదంతానికి పవన్ కళ్యాణ్ పై శ్రీనివాస్ రాసిన పుస్తకానికి ఎటువంటి సంబంధం లేదన్నారు. ఏసీపి తిరుపతిరెడ్డి కథనం ప్రకారం బొగ్గుల శ్రీనివాస్ హత్యకు దారి తీసిన పూర్తి వివరాల్లోకి వెడితే బొగ్గుల శ్రీనివాస్ హైదరాబాద్ లో నివసిస్తూ యూ ట్యూబర్ గా రచయితగా ప్రాచుర్యం పొందాడు. యూట్యూబ్ ఇన్ స్టా గ్రామ్ లలో వీడియోలు చేస్తుండేవాడు. శ్రీనివాస్ తో పాటు మేకల వేణుమాధవ్ రెడ్డి అనే వ్యక్తి సిల్వర్ జూబ్లీ కాలేజీలో చదువుకున్నారు. కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరైన సందర్భంలో ఒకరికొకరు పరిచయం అయ్యారు. బొగ్గుల శ్రీనివాస్ కు బొగ్గుల బిబిక్యూ పేరుతో జీఎస్టీ లైసెన్స్ ఉండగా వేణుమాధవ్ రెడ్డి మేకా ప్రాజెక్ట్ పేరుతో ఓ కంపెనీని స్థాపించి సబ్ కాంట్రాక్టర్ గా పనిచేస్తున్నాడు.అయితే ఇందుకు రూ. కోటి పైనే జీఎస్టీ జరిమానా చెల్లించాల్సిన పరిస్థితుల కారణంగా శ్రీనివాస్ వేణుమాధవ్ రెడ్డిల మధ్య తీవ్ర విభేదాలు వివాదాలు తలెత్తాయి. ఆర్థిక ఒత్తిడికి బొగ్గుల బిబిక్యూ కంపెనీ జీఎస్టీ లైసెన్స్ తిరిగి యాక్టివేట్ చేయించడం కోటి రూపాయల జరిమానా భారం తదితర అంశాలు తోడవడంతో వేణుమాధవ్ రెడ్డి మదిలో హత్య యోచన మెదిలింది. ఈమేరకు కుట్ర పన్నిన వేణుమాధవ్ రెడ్డి అశ్వారావుపేటకు చెందిన పోకల కోటేశ్వర్ రావును షేక్ అబ్దుల్ హఫీజ్ ను మహ్మద్ అజ్మత్ అలీ ఖాన్ తో కలిసి శ్రీనివాస్ హత్యకు కుట్ర పన్నాడు.



కుట్ర అమలులో భాగంగా పోకల వెంకటేశ్వర్ రావు అబ్దుల్ హాఫీజ్ అజ్మత్ అలీఖాన్ ముఠాకు రూ. 5.00 లక్షల మొత్తాన్ని వేణుమాధవ్ రెడ్డి సుపారీగా చెల్లించాడు. చెల్లించాల్సిన డబ్బును ఇస్తామంటూ ఈనెల 13వ తేదీన రాత్రి శ్రీనివాస్ ను ఆయా ముఠాతోపాటు వేణుమాధవ్ రెడ్డి నమ్మించారు. డబ్బుకోసం విజయవాడకు వెడదామని చెప్పి శ్రీనివాస్ ను కారులో తీసుకువెళ్లారు. ఆ మరుసటి రోజు 14వ తేదీన తెల్లవారుజామున నకిరేకల్ నుంచి జనగామ వైపునకు వెళ్లే దారిలో నిర్మానుష్య ప్రదేశంలో నిందితులు కత్తులు ఐరన్ రాడ్లతో శ్రీనివాస్ తలపై కొట్టి, పొడిచి దారుణంగా హత్య చేశారు.శ్రీనివాస్ ను ఈ విధంగా చంపిన తర్వాత రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు పథకరచన చేశారు. ఇందులో భాగంగానే మృతదేహాన్ని కారులో తీసుకుని పాలేరు రిజర్వాయర్ లోకి పడేసి అదుపుతప్పిన కారు ప్రమాద ఘటనగా నమ్మించేయత్నం చేశారు. అయితే మొత్తం ఘటనలో ట్విస్ట్ ఏమిటంటే కారును రిజర్వాయర్ లోకి తోసేసి ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించిన సుపారీ ముఠా మాత్రం పోలీసుల దర్యాప్తు నుంచి తప్పించుకోలేకపోవడం.కాగా ఈ కేసును విజయవంతంగా దర్యాప్తు జరిపిన కూసుమంచి సీఐ సంజీవ్ కూసుమంచి నేలకొండపల్లి తిరుమలాయపాలెం ఎస్ఐలు నాగరాజు సంతోష్ జగదీష్ ప్రొబేషనరీ ఎస్ఐ దివ్యలను ఏసీపీ తిరుపతిరెడ్డి అభినందించారు. అదేవిధంగా ఈ కేసులో సహకరించిన శ్రీకాంత్ సతీష్ వినయ్ ఉదయ్ పూర్ణచందర్ రావు శ్రీశైలం శ్రీలత సయ్యద్ శోభన్ సీతారాములు హోంగార్డు రాంబాబును ఏసీపీ ప్రశంసించారు. నాలుగు టీంలుగా దర్యాప్తును విజయవంతంగా పూర్తిచేసి నిందితులను అరెస్ట్ చేసిన ఆయా అధికారులకు సిబ్బందికి రివార్డులను కూడా ఏసీపీ అందించారు.

## ఎఫ్ ఎల్ ఎన్ గ్రేడ్ 2 మరియు ఎఫ్ఏ పరీక్షల దృష్ట్యా పిఎస్ /యుపిఎస్ ఉపాధ్యాయులను

# ఇంటర్ పరీక్ష విధుల నుండి మినహాయించగలరు..

**పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి డిమాండ్**



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి మరియు శ్రేయస్సు దృష్ట్యా గత డిసెంబర్ నుండి ఖచ్చితమైన ప్రణాళికాబద్ధంగా.. మార్చి మొదటి వారంలో ఎన్సిఇఆర్టీ. వారు మూడో తరగతి విద్యార్థులకు దేశవ్యాప్తంగా నిర్వహించబోతున్న ఎఫ్ ఎల్ ఎస్ పరీక్ష కోసం ప్రభుత్వ పాఠశాలలను సంసిద్ధం చేస్తూనే మరోపక్క. రాష్ట్ర ప్రభుత్వం పక్షాన ఎస్సిఇఆర్టి ఈ నెలలోనే మూడు రోజులపాటు రెండవ తరగతి విద్యార్థులకు ఎఫ్ ఎల్ ఎస్ పరీక్ష నిర్వహించబోతుంది .మరియు ఈ నెల చివరి వరకు ఎఫ్ఏ -4 పరీక్షలు పూర్తి చేయాల్సి ఉన్నది. కావున ఇట్టి ఇంటర్ ఇన్విజిలేషన్ డ్యూటీ రద్దు చేయాలని జిల్లా పి ఆర్ టి యు తెలంగాణ ప్రధాన కార్యదర్శి ఎస్.సాయి రెడ్డి...అధ్యక్షులు లక్ష్మి నారాయణ, గౌరవ అధ్యక్షుడు అమర సింహా రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శివరామకృష్ణ గౌడ్ కోరారు. ఇప్పటికే రెండు రోజులు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు మరియు ఒకరోజు పేటీఎం నిర్వహణలో పిఎస్ / యుపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు నిమగ్నమై ఉన్నారు. కావున గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి పై అంశాలను పరిగణలోనికి తీసుకొని పిఎస్ / యుపిఎస్ ఉపాధ్యాయులను ఈ నెల 25వ తేదీ నుండి జరగబోయే ఇంటర్ పరీక్ష విధుల నుండి మినహాయించగలరు ఒకవేళ ఇదివరకే ఎవరికైనా పరీక్ష ఇన్విజిలేషన్ ఆర్డర్స్ పంపిణీ జరిగినట్లయితే వెంటనే వాటిని మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలలు, కేజీబీవీ బోధనా సిబ్బందికి కేటాయించి ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులను మినహాయించ గలరు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించి, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి

**ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య**




**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని సావర్కర్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ ఎస్ఐ శ్రీ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి వాహనదారుడి బాధ్యత ఎంతో ముఖ్యమని తెలిపారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని, అందుకే ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, అది కేవలం చలానాల భయంతో కాకుండా ప్రాణ రక్షణ కోసం అని చెప్పారు. నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి అని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం పూర్తిగా నిషేధమని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడపడం చట్టపరంగా నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అధిక వేగం, రాంగ్ రూట్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. విద్యార్థులు, యువత ట్రాఫిక్ నియమాల పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని, తల్లిదండ్రులు కూడా పిల్లలకు అవగాహన కల్పించాలని కోరారు. వాహనదారులు అవసరమైన పత్రాలు -- డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ -- తమ వద్ద ఉంచుకోవాలని తెలిపారు. ప్రజలు పోలీసు శాఖతో సహకరించి రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ముందుకు రావాలని ట్రాఫిక్ ఎస్ఐ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు,ఎచ్ జి గోవింద్, వాహనదారులు తది తరులు పాల్గొన్నారు.

# నూతన మేయర్, డిప్యూటీ మేయర్‌ల ప్రమాణ స్వీకారం



**మందమర్రి రూరల్, అక్షిత న్యూస్:** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్లో నూతన మేయర్‌గా ధరణి మధుకర్, డిప్యూటీ మేయర్‌గా సల్ల రమ్య మహేష్ పదవీ బాధ్యతల స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, నగర అభివృద్ధికి కట్టుబడి ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తీసుకుని నూతన మేయర్, డిప్యూటీ మేయర్ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అలాగే, ప్రజలకు అందుబాటులో ఉండే పాలనను అందిస్తూ పారదర్శకతతో ముందుకు సాగాలని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, కార్పొరేటర్లు, వివిధ రాజకీయ నాయకులు, మహిళా నాయకురాలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అక్షిత People's voice AKSHITHA NATIONAL DAILY

సోమవారం । 23। ఫిబ్రవరి । 2026

# నిర్మల్ పోలీస్... మీ పోలీస్

**జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన రెండో దశ 'అరైవ్ అలైవ్--2026' కార్యక్రమం**

**లిసురక్షిత ప్రయాణం ప్రతి పౌరుడి బాధ్యత: ఎస్పీ డా. జి. జానకి షర్మిల**



**నిర్మల్, అక్షిత బ్యూరో,ఫిబ్రవరి 22:** ప్రజల ప్రాణ భద్రతను ప్రధానంగా దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా రెండో దశ "అరైవ్ అలైవ్--2026" కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించినట్లు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

కార్యక్రమం తొలి రోజు భాగంగా జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. ఎస్‌హెచ్‌వోలు, పోలీసు సిబ్బందికి రోడ్డు భద్రతపై ప్రత్యేక బ్రీఫింగ్ నిర్వహించగా, ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాల్లో హెచ్చరిక సైన్‌బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రజలకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై మైక్ ప్రకటనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మితిమీరిన వేగం నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా చైతన్యం కల్పించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని, "సురక్షితంగా వెళ్లి సురక్షితంగా చేరడం" ప్రతి పౌరుడి బాధ్యత అని ఎస్పీ డా. జానకి షర్మిల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని అధికారులు తెలిపారు.






## సి.ఎం. కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు




**వలిగొండ/ అక్షిత న్యూస్:** నల్గొండ జిల్లా కేంద్రం లోని మేకల అభినవ్ అవుట్ డోర్ స్టేడియం లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలో భాగంగా లోతుకుంట మోడల్ స్కూల్ విద్యార్థులు ఖో ఖో పోటీలో నలుగురు విద్యార్థులు ఙా.లోకేష్ కుమార్, ఙ.ప్రశాంత్ కుమార్, గ్రా.నిఖిల్, ఖ.ప్రణీత్ సాయి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు ఫిజికల్ డైరెక్టర్ జి ఐలయ్య ఆదివారం తెలిపారు. వీరిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి జలంధర్ రెడ్డి మండల విద్యాధికారి ఎస్ భాస్కర్ ఎస్సై యుగంధర్ గౌడ్ పాఠశాల ప్రిన్సిపాల్ రయిసున్నీస బేగం ఎస్ఎంసి చైర్మన్ పాక సరిత గ్రామ సర్పంచ్ రాములు ఉపాధ్యాయ బృందం అభినందించారు

## డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకూ భూమి పూజ



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి మండలం సాతాపూర్ గ్రామంలో బస్టాండ్ ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో ఒక సైడ్ కీ సాతాపూర్ గ్రామ ఉప సర్పంచ్ కడ్తాల బాలేశ్వరమ్మ, సాతాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ తాలుకా యువ నాయకులు శివరాజేశ్వరరావు గ్రామ ప్రజలు మరియు అంబేద్కర్ వారసులు అందరూ కూడా కలిసి ఐక్యమత్యంగా ఈ నిర్ణయం తీసుకునీ అందరీ కోరిక నిర్ణయం మేరకు అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట చేయాలని సమిష్టిగా నిర్వహించిన సాతాపూర్ గ్రామ ఉప సర్పంచ్ కడ్తాల బాలేశ్వరమ్మ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సాతాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కోల సత్యనారాయణ మాజీ ఎంపిటిసి నారాయణరావు వెంకటయ్యలు మరియు కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటితో మర్యాద పూర్వక కలయిక

**మంత్రిని కలుసుకున్న సత్తుపల్లి, కల్లూరు నూతన పాలక వర్గాలు**

**అభినందనలు తెలిపిన మంత్రి పొంగులేటి**



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహానా బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు,కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ , వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి మరియు సత్తుపల్లి , కల్లూరు మున్సిపల్ కౌన్సిలర్స్ అందరికీ సన్మానం చేసి, అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసారు తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.అనంతరం సత్తుపల్లి , మరియు కల్లూరు కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తేనీటి విందులో పాల్గొన్నారు.

## అగ్రవర్ణ కుల దురహంకారులను కఠినంగా శిక్షించాలి

**రజక సంఘాల నేతల డిమాండ్**



**వరంగల్, అక్షిత బ్యూరో;** ఇటీవల మహబూబ్నగర్ జిల్లా పాలమూరు ప్రాంతంలో రజక కులస్తులైన ఒక గర్భిణీ స్త్రీపై స్థానికంగా ఉండే దేవాలయం నిర్వాహకులు దాడి చేసి రెండు మాసాల పసిపాపను దారుణంగా చంపినందుకు తల్లిని హింసించినందుకు నిరసిస్తూ ఆదివారం వరంగల్ పోలీస్ హెడ్ క్వార్టర్ ప్రాంతంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు.

తెలంగాణ రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూతన కమిటీ ఆనందం అధ్యక్షుడు జరిగిన ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పాల్గొని అగ్రకుల దృహంకారాన్ని నిరసిస్తూ ఇటువంటి సంఘటనలు కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని రజక అట్రాసిటీ చట్టం తీసుకురావాలని రజకుల పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించి మరణించిన పసిపాప కుటుంబానికి ప్రభుత్వం ఆదుకొని 50 లక్షల ఆర్థిక సహాయం ఇంట్లో ఒకరికి ఉద్యోగం భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని ఈ విధమైన సంఘటనలకు పాల్పడితే కఠినంగా శిక్షించేలా చట్టాలు తీసుకురావాలని ఈ సందర్భంగా వక్తలు సూచించారు

ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు దురిశెట్టి చందు అంబాల అనిల్ బొడ్డుపల్లి బాలరాజు జిల్లపల్లి సుధాకర్ సదానందం దొడ్డిపాటి రవి పాలడుగుల ఆంజనేయులు నార్లగిరి రామలింగం ముప్పు వెంకటేశ్వర్లు తంగేళ్లపల్లి అరుణ రమేష్ తదితరులు పాల్గొని అగ్రవర్ణ దురాహంకార దుండగుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

## క్రీడాస్ఫూర్తికి వేదికగా 27వ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు-టైక్వాండో పోటీలు





**అక్షిత న్యూస్ / గాజులరామరం:** క్రీడలతో శక్తివంతమైన సమాజ నిర్మాణం సాధ్యమని మరోసారి ఘనంగా నిరూపించిన వేడుకగా టైగర్ కుంగ్ ఫు అకాడమీ నిర్వహించిన 27వ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు--టైక్వాండో ఛాంపియన్‌షిప్ 2026 నిలిచింది. ఆదివారం నార్త్ సిటీ హై స్కూల్ ప్రాంగణం యువ క్రీడాకారుల ఉత్సాహంతో కళకళలాడింది. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రతిభావంతులు తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

ఈ ప్రతిష్టాత్మక పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన యువ నాయకుడు, నార్త్ సిటీ హై స్కూల్ అకాడమీ డైరెక్టర్ కోలా శ్రీకాంత్ ముదిరాజ్ క్రీడాకారులను అభినందించి ప్రోత్సహించారు. యువతలో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో క్రీడల పాత్ర అపారమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి వేదికలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలకు నాంది పలుకుతాయని ఆకాంక్షించారు. పోటీల్లో పాల్గొన్న బాలురు, బాలికలు కుంగ్ ఫు మరియు టైక్వాండోలో తమ ప్రతిభను చాటుకున్నారు. విజేతలకు బహుమతులు అందజేస్తూ నిర్వాహకులు క్రీడాస్ఫూర్తిని ప్రశంసించారు. ఈ కార్యక్రమం యువ క్రీడాకారుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడమే కాకుండా సమాజానికి సానుకూల సందేశాన్ని అందించింది. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు, శిక్షకులు, పాల్గొన్న ప్రతి క్రీడాకారునికి అభినందనలు వెల్లువెత్తాయి.